నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023
KARIMNAGAR
పేజీలు : 12
PAGES

# కేసీఆర్‌తోనే తెలంగాణ ప్రగతి



కరీంనగర్: 24వ డివిజన్ ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

- బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీ పార్టీలు
- ఎవరేం చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- అభివృద్ధి చేసేవారికి ఓటు వేయండి
- రౌడీషీటర్లకు, భూకబ్జాదారులకు టిక్కెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే
- పచ్చని తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టొద్దు
- బండి సంజయ్ ఎన్నికలప్పుడే కనిపిస్తడు
- బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- చెర్లభూత్కూర్, తాహెర్ కొండాపూర్, నగరంలో ప్రచారం

.. 3, 12లో

''తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం.. ఆయన ముఖ్యమంత్రిగా లేని తెలంగాణ ఊహించకోలేం. ఇప్పుడు ఒక్క ఓటు తప్పు జరిగితే రాష్ట్రం మళ్లీ అంధకారం అవుతుంది. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు కోతలు తప్పవు.. ఆ పార్టీని నమ్మితే మునిగిపోతాం. అభివృద్ధి చేసేవారికి ఓటు వేయండి'' అని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఉదయం కరీంనగర్ రూరల్ మండలంలోని చెర్లభూత్కూర్, తాహెర్ కొండాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం సాగించారు. సాయంత్రం నగరంలోని 3, 24, 25, డివిజన్లలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు, డివిజన్ల ప్రజలు మంగళహారతులు పట్టి, పూలు చల్లుతూ ఘనస్వాగతం పలుకగా, ఆయాచోట్ల మంత్రి ప్రసంగించారు.

**- కార్పొరేషన్/ కరీంనగర్‌రూరల్, నవంబర్ 11**

## కాంగ్రెస్ వస్తే కరెంటు కోతలే..

.. 12లో

మండలి విప్, హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

# తండ్రుల గెలుపు కోసం తనయులు

## ప్రచారంలో హోరెత్తిస్తున్న అభ్యర్థుల కొడుకులు, కూతుళ్లు



సైదాపూర్: ప్రచారంలో భాగంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్న సతీశ్‌కుమార్ కొడుకు ఇంద్రనీల్



చొప్పదండి: ఆర్నకొండలో తండ్రి రవిశంకర్ తరపున ప్రచారం చేస్తున్న సుంకె దీక్షిత్



ఇరుకుల్లలో మొకు వేసుకుని ప్రచారం చేస్తున్న గంగుల తనయుడు హరిహరణ్

- యువతను, ప్రజలను ఆకట్టుకునేలా క్యాంపెయిన్
- ఇంటింటికీ వెళ్లి ఆత్మీయంగా పలుకరింపులు
- అభివృద్ధిని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన
- అభ్యర్థులను దీవించాలని విజ్ఞప్తి

..మధ్యపేజీలో

అసెంబ్లీ ఎన్నికల్లో తండ్రుల గెలుపు భారాన్ని తనయులు భుజాన వేసుకున్నారు. కరీంనగర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల కమలాకర్ తనయుడు గంగుల హరిహరణ్, చొప్పదండిలో ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ తనయుడు దీక్షిత్, హుస్నాబాద్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు ఇంద్రనీల్ రంగంలోకి దిగారు. నిత్యం నియోజకవర్గాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. పొద్దున లేచిన దగ్గరి నుంచి రాత్రి వరకు ఊళ్లను చుట్టేస్తున్నారు. ముఖ్యంగా యువత ఓట్లను ఆకర్షించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. వృద్ధులు, మహిళలను ఆత్మీయంగా పలుకరిస్తూ ముందుకు సాగుతున్నారు. సమస్యలు పరిష్కరిస్తామని అభ్యర్థుల తరపున హామీలిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కారు గుర్తుకు ఓటేసి, తమ తండ్రులను దీవించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

***- కరీంనగర్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)***

# నీళ్లందించిన చరిత్ర బీఆర్ఎస్‌దే

- గ్యారెంటీ లేనోళ్లు వస్తున్నరు జాగ్రత్త.. మోసపోవద్దు
- బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్
- మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి
- నాలుగు గ్రామాల్లో ప్రచారం

.. 12లో



మానకొండూర్ రూరల్: ఖాదరగూడెంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

# అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా

రామడుగు: తిర్మలాపూర్‌లో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్

.. 12లో



- రైతులకు నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- రాష్ట్ర ప్రగతిని జీర్ణించుకోలేని కాంగ్రెస్, బీజేపీ
- అండుబాటులో ఉండేటోన్ని మరోసారి దీవించండి
- తిర్మలాపూర్‌ను దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తా
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

